అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ మంత్రి, బీజేపీ నేత దేవయ్య
- యాచారంలో కార్యకర్తలతో సమావేశం

యాచారం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర మాజీ మంత్రి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రభారి సుద్దాల దేవయ్య పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈనెల 10 నుంచి 25వరకు శక్తి కేంద్రాల్లో ప్రజా గోస-బీజేపీ భరోసా అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాల్లోని సీనియర్లు హాజరై ప్రజా సమస్యలను నోటీపై చేసి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

బాధితులకు అండగా ఉంటాం..

బీఆర్ఎస్ సర్కార్ యాచారం మండలంలో ఫార్మాసిటీ, మైనింగ్‌జోన్, బొక్కల కంపెనీ వంటి కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేసి మండలాన్ని సర్వనాశనం చేయాలనే కుట్రలు చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. బాధితుల తరఫున బీజేపీ పోరాడుతుందన్నారు. ఎంపీపీ సుకన్య, బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యయాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజు, నాయకులు యాదగిరిరెడ్డి, మధుకర్‌రెడ్డి, రమేష్, కృష్ణ, పురుషోత్తం, శ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న దేవయ్య

బీజేపీ కార్యాలయం ప్రారంభం

యాచారం మండల కేంద్రంలో ఎంపీపీ సుకన్య చేతులమీదుగా బుధవారం బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ శ్రేణులు ఈ కార్యాలయంలో అందుబాటులో ఉండాలనిఎంపీపీ సూచించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, చింతపట్ల ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, నాయకులు జంగయ్య, వెంకట్‌రెడ్డి, రమేష్, కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కోఆప్షన్ మండల పరిషత్ సభ్యులు ఇమ్రాన్ అన్నారు. బుధవారం మండలంలోని లింగరావుపల్లి పంచాయతీ రామాకృష్ణాపురంలో స్థానిక నాయకులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. రూ.1.36 లక్షల మండల పరిషత్ నిధులతో 80 మీటర్ల దూరం మేర డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, ఎంపీటీసీ రమేష్, వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లిగుట్టతండాలో..

యాచారం: మండల పరిధిలోని బొల్లిగుట్టతండాలో బుధవారం గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రూ.5 లక్షల నిధులతో బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. తండాలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు పూర్తిచేస్తామని అన్నారు. తండా అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మల్కీజ్‌గూడ ఎంపీటీసీ సభ్యురాలు శారద, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్, వార్డుసభ్యులు రాధిక ఉమారాణి, హైమతి బేగం, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఇమ్రాన్ తదితరులు

లంగిడి పోటీల్లో విద్యార్థినుల సత్తా

ఆమనగల్లు: తమిళనాడులోని తిరుచూర్‌లో ఇటీవల జరిగిన 13వ సీనియర్ జాతీయ లంగిడి పోటీలలో ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థినులు శ్వేత, పల్లవి, కిరణ్మయి, అరుణ, స్వాతి రాష్ట్ర టీం నుంచి జాతీయ లంగిడి పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసి 4వ స్థానంలో నిలిచారు. విద్యార్థినులు శ్వేత, పల్లవి, కిరణ్మయి, అరుణ, స్వాతిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు ప్రేమకుమారి, సుశీల అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



విద్యార్థినులతో హెచ్ఎం పద్మ

రోడ్డు మరమ్మతులు చేపట్టండి

- మంగళ్‌పల్లి గేటు వద్ద కాంగ్రెస్ నేతల రాస్తారోకో
- భారీగా నిలిచిన వాహనాలు

ఇబ్రహీంపట్నం రూరల్: నాగార్జునసాగర్ రహదారికి మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంగళ్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. దీనికి నిరసనగా బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్‌పల్లిగేటు వద్ద.. నాగార్జునసాగర్ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు.దాదాపు ప్రధాన రహదారిపై అరగంటపాటు ఆందోళన చేయడంతో భారీఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల ప్రజాపరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌ఖాన్ మాట్లాడుతూ.. గత కొద్ది సంవత్సరాలుగా సాగర్ రహదారి శిథిలావస్థకు చేరిందన్నారు. మంగళ్‌పల్లి గేటువద్ద గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. రోడ్లకు నిధులు మంజూరయ్యాయని చెప్పడం తప్ప పనులు చేయడం లేదని మండిపడ్డారు. బొంగ్లూర్ జంక్షన్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు రోడ్డు గుంతలు పడిందని తెలిపారు. గుంతల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంగళ్‌పల్లి వార్డు అధ్యక్షులు పల్లాటి యాదగిరి, సీహెచ్.రమేష్, మాజీ ఉప సర్పంచ్ రాములుగౌడ్, కాంగ్రెస్ జనరల్ సెకరెట్రీ సతీష్‌గుప్తా, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్,గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



మంగళ్‌పల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. డీఈఓగా వర్షిణి, ఎంఈఓగా కల్యాణ్, ప్రధానోపాధ్యాయునిగా అక్షిత్, ఉపాధ్యాయులుగా శివకుమార్, రక్షిత, సహస్ర, హరిణి, శ్రీలేఖ, శ్రేయాన్, కుషాల్‌లు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన లలిత అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, ఎంపీటీసీ గోపాల్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి నర్సింహ రూ.5 వేలు, సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్ రూ.3వేలు, ఎంపీటీసీ గోపాల్ రూ.3వేలు సాయం అందించారు. పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ వెంకటేశ్, జనార్దన్‌గౌడ్, యాదయ్య, అంజయ్య, రమేశ్‌యాదవ్, సంతోష్,పారేశ్, రమేశ్‌గౌడ్, రవి, యాదయ్య, నర్సింహ, శ్రీనుగౌడ్, జలంధర్, కృష్ణయ్య, నరేశ్, ప్రశాంత్, పవన్, రాకేశ్, సాయికుమార్ ఉన్నారు.

సంపత్‌మార్‌ను ఆదుకుంటాం..

తలకొండపల్లి: తలకొండపల్లి గ్రామానికి చెందిన సంపత్‌కుమార్ ప్రమాదవశాత్తు రథం (తేరు) కింద పడి గాయపడ్డాడు. అప్పటినుంచి హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న రిటైర్డ్ పోలీస్ అధికారి వేపూరి పండరీనాథ్, అతని కుమారుడు సాయి బుధవారం ఆస్పత్రికి వెళ్లి సంపత్‌కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం తక్షణ సహాయంగా రూ.లక్ష ఆర్థికసహాయం అందజేశారు. భవిష్యత్‌లో ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, జ్యోతయ్య, వెంకటయ్య, జంగయ్య, నర్సింహ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌కు చెందిన జహంగీర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్నాడు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి జహంగీర్ ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఫౌండేషన్ సభ్యులచే రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ యాదవ్, భరత్, శివ, ప్రకాశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



యాచారం: మమతకు పట్టుచీర, బియ్యం అందజేస్తున్న నేతలు

పట్టుచీర, బియ్యం అందజేత

యాచారం: మంతన్‌గౌరెల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కాసోజ్ రామాచారి కూతురు మమత వివాహం ఈనెల 10న జరగనుంది. కాసోజ్ రామాచారి విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతినాయక్ బుధవారం ఆమెకు ఒక పట్టుచీర, క్వింటాల్ బియ్యం అందజేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరవింద్‌నాయక్, నాయకులు యాదయ్య, పీ.యాదయ్య, పఠాన్ అఖిల్‌ఖాన్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వారి కార్డులు రద్దు చేస్తాం

యాచారం: రేషన్ సరుకుల పంపిణీ విషయంలో మోసాలకు పాల్పడేవారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ సుచరిత అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాల రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సరుకుల్లో మోసాలకు పాల్పడొద్దు, అర్హులైన పేదలకు కార్డులు అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో రేషన్‌బియ్యాన్ని విక్రయించేవారి కార్డులు రద్దు చేస్తామని అన్నారు. ఇకనుంచి గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో ప్రతీనెల తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బొక్కల కంపెనీ మూసేవరకు పోరాటం

యాచారం: కొత్తపల్లి గ్రామంలో బొక్కల కంపెనీ మూసేవరకు నిరహారదీక్షలు నిలిపేది లేదని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు పేర్కొన్నారు. బుధవారం కూడా దీక్ష కొనసాగింది. కంపెనీ మూసేయాలని తహసీల్దార్, ఎంపీడీఓ, సీఐ, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించారు. దీక్షకు డీవైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ జగన్, నాయకులు.. జంగయ్య, విప్లవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు కావాలని ప్రిన్సిపాల్ కళ్యాణ్ చక్రవర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7వ తరగతులకు గణితం బోధించడానికి ఒక ఉపాధ్యాయుడు, 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫిజిక్స్ బోధించడానికి మరో ఉపాధ్యాయుడు కావాలని అన్నారు. అర్హతలు: డిగ్రీ బీఈడ్ పాసై ఉండాలన్నారు. (పీజీ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు). నెల వేతనము రూ.18,200 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు ఈనెల 10వ తేదీలోపు ఆరుట్ల మోడల్ స్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బ్రహ్మోత్సవాలకు రండి



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, ఎంపీపీ నిర్మలకు ఆలయ నిర్వాహకులు బుధవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీటీసీ అంబాజీ, నాయకులు.. నర్సింహులు, చర్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు



రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించే విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాసులు, నాయకులు.. శ్రీలత, కౌసల్య, చంద్రయ్య, అంబిక, మురళి, శివస్వాములు సాయిలు, అశోక్, వెంకట్, పద్మ, ప్రశాంత్, మహేష్, శ్రీను, దోని, అంజి, వెంకటేష్, దుర్గాప్రసాద్, దేవరాజు, గోవర్ధన్, శివ పాల్గొన్నారు.

డాక్టర్ జంప్లానాయక్‌కు సన్మానం

కడ్తాల్: మండల కేంద్రంలో వైద్య కేంద్రాన్ని నిర్వహిస్తూ పరిసర ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలందిస్తున్న గిరిపుత్రుడు డాక్టర్ జంప్లానాయక్ ఉస్మానియా ఆస్పత్రిలో అసిస్టెంట్ సిటీ సర్జన్‌గా పదోన్నతి పొందటం పట్ల యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ.. పేద ప్రజల డాక్టర్‌గా జంప్లానాయక్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు మాధవులు, సభ్యులు శ్రీకాంత్, వినయ్, మల్లేశ్, వైద్య సిబ్బంది ఉన్నారు.



జంప్లానాయక్‌ను సన్మానిస్తున్న నేతలు

సమస్యలు పరిష్కరించండి

నాయీబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథం

ఆమనగల్లు: నాయీబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయీబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కానుగుల దశరథం డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల ఫెడరేషన్‌కు రూ.250 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహాయం చేయాలన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణసంఘం నాయకులు యాదయ్య, రమేశ్, కోటయ్య, శేఖర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో చోరీల నియంత్రణ

కార్పొరేటర్ సిద్దాల బీరప్ప

మీర్‌పేట: ప్రజల సహకారం ఉంటే దొంగతనాలు, చోరీలను నియంత్రించవచ్చని మీర్‌పేట 7వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప కోరారు. బుధవారం డివిజన్ పరిధి లక్ష్మీనగర్‌కాలనీ పార్కులో మీర్‌పేట పోలీసులు ప్రజలకు దొంగతనాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. శివారు ప్రాంతాల్లో నూతనంగా వెలసిన కాలనీలను దృష్టిలో పెట్టుకుని పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేయడంతో పాటు కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలతో దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. లక్ష్మీనగర్‌కాలనీ, ఆర్ఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్ బీరప్ప తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఎస్ఐలు బద్యానాయక్, గోవిందస్వామి, బీఆర్ఎస్ నాయకులు దోమలపల్లి రాజ్‌కుమార్, కాలనీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నరేష్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

పేదలకు గూడు కల్పించడంలో విఫలం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్

తుర్కయంజాల్: అర్హులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, మహిళా సంఘం, కేవీపీఎస్ ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ అన్నారు. రాగన్నగూడలోని సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనేకమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ ఉండేందుకు సొంత గూడు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తులసిగారి నర్సింహ, మహిళా సంఘం నాయకులు శారద, కేవీపీఎస్ నాయకులు భాస్కర్, కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు శ్రీధర్, కార్మిక సంఘం నాయకులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం రూరల్: బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గ్యార మల్లేశ్ డిమాండ్ చేశారు. ఆదిబట్ల మున్సిపాలిటీలో మంగళవారం రాత్రి త్యాగమూర్తి మాతా రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ నాయకుడు గోపగళ్ల దాసు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పల్లాటి రాములు, కోశాధికారి రఘుపతి, మంచాల అధ్యక్షులు కృష్ణప్రసాద్, గోపగళ్ల జనార్దన్, లింగాల ప్రేమ్ పాల్గొన్నారు.



రమాబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని అద్భుత బాలయేసు పుణ్యక్షేత్రంలో ఊరు పండుగను పురస్కరించుకుని బోనగిరి థామస్ డేవిడ్ ఆయన తల్లి కీర్తి శేషులు బోనగిరి రాణి జ్ఞాపకార్థం కమ్మగూడలోని పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల కృషి ఎనలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు, కిరీటి, చైతన్య, పి.రాకేశ్, శివారెడ్డి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులతో థామస్ డేవిడ్

క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

కడ్తాల్: గ్రేస్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గూడూరు భాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాధారణ జ్వరంతో పాటు రక్తపరీక్షలు, ఈసీజీ, షుగర్, బీపీ, కాళ్ల నొప్పులు, కీళ్లనొప్పులు, మోకాళ్లనొప్పులతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఇంటర్వ్యూలు

తలకొండపల్లి: మైనార్టీ రుణాల (2022-23) కోసం ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఎంపీడీఓ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న జిరాక్స్ కాపీలతో పాటు, తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన అభ్యర్థులను కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

మాడ్గుల: మండలంలోని కొల్కులపల్లిలో రూ.1.30 కోట్లతో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 9వ తేదీ నుంచి 12 వతేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు మా కుటుంబసభ్యులు, దాతల సహకారంతో గ్రామంలో శ్రీ దుర్గామాత, కోట మైసమ్మ ఆలయాలను పున:నిర్మించి విగ్రహాల ప్రతిష్ఠ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ సులోచన

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో రూ.5లక్షల నిధులతో నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ మంజుల గ్రామస్తులతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఉపసర్పంచ్ గణేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహగౌడ్, ముది రాజ్ సంఘం నాయకులు బాల్‌రాజ్, లక్ష్మయ్య, నర్సింహ, చంద్రమౌళి, సాయిలు ఉన్నారు.

343 మందికి కంటి పరీక్షలు

తలకొండపల్లి: మండల కేంద్రం, వెల్జాల్‌లో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో బుధవారం 343 మందిరికి కంటి పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన వారి కందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్‌లు సైదమ్మ, కల్పన, శ్వేతలు తెలిపారు. దృష్టి లోపాలున్నవారికి కళ్ళాద్దాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు రామకృష్ణ, మల్లికార్జున్, హెచ్ఎ మల్లయ్య, రామచంద్రయ్య, రవి కుమార్, మాదవి, స్వాతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రూ.1,01,116 పలికిన కొబ్బరికాయల వేలం

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం గుట్టపై భాగంలో వేలంపాట నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు మాకం పాండయ్య, కార్యదర్శి మల్లారెడ్డి సమక్షంలో నిర్వహించిన వేలంపాటలో మేస్త్రీ వెంకటయ్య రూ.1,01,116కు కొబ్బరికాయలు, చెన్నారం భద్రప్ప రూ.60,116కు పులిహోర, లడ్డూలను దక్కించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పాండయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్‌నాయక్, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు పెంటారెడ్డి, మల్యానాయక్, ఈదపురెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్లను అందజేస్తున్న రాఘవేందర్

కడ్తాల్: యువకులు క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక 3వ వార్డు యువకులకు రాఘవేందర్ క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. వివేకనంద యువజన సంఘం అధ్యక్షుడు మాధవులు, నాయకులు కృష్ణయ్య, మధు, శ్రీకాంత్, రాఘవేందర్, మహేశ్, రాజా, క్రీడాకారులు ఉన్నారు.